ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం 20-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 308 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

## 'ప్రాజెక్ట్ పునర్విక'

### మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన


2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** అరుదైన జన్యుపరమైన వ్యాధులతో బాధపడే చిన్నారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా 'ప్రాజెక్ట్ పునర్విక' అనే బృహత్తర కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధితో పోరాడుతున్న కర్నూలుకు చెందిన 11 నెలల చిన్నారి పునర్వికకు, ఇటీవల దాతల సాయంతో రూ. 16 కోట్ల ఖరీదైన 'జోల్ జెన్ స్మా' ఇంజెక్షన్ అందించిన ఆదుకున్న విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ నిరక్షరాస్యుల పార్టీ

### మరోసారి తేజస్వి సూర్య వివాదస్పద వ్యాఖ్యలు


2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలపై రేగుతున్న దుమారంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మరోసారి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే తన మాటలను వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నేను లోక్‌సభలో ఏం మాట్లాడానో మరోసారి కాంగ్రెస్ నేతలు శ్రద్ధగా వినాలి. నా మాటల్లోని అసలు అర్థాన్ని తెలుసుకోకుండా రాద్ధాంతం చేయడం సరికాదు. నేను మాట్లాడినవి చాలా సింపుల్ మాటలు. వీలైతే వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని "నిరక్షరాస్యుల పార్టీ" గా అభివర్ణిస్తూ తేజస్వి సూర్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు ఉద్దేశపూర్వకంగా, లేదా అజ్ఞానంతోనే ఈ నిరసనలు చేస్తున్నారు. నా మాటలను తప్పుగా అర్థం చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు అని తేజస్వి సూర్య కీలక వ్యాఖ్యలు చేశారు.

## మావిగన్‌తో ముప్పే

### అప్పులతో అమరావతి వద్దు : విజయసాయి రెడ్డి


2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణం పేరుతో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తప్పుబట్టారు. కేవలం అప్పులపై ఆధారపడి లక్షల కోట్ల రూపాయల అంచనాలతో రాజధానిని నిర్మించాలనుకోవడం ఆర్థిక ఆత్మహత్యే అవుతుందని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ తరహాలో దశలవారీ అభివృద్ధి అవసరం

దేశ రాజధాని ఢిల్లీ నిర్మాణ శైలిని ఉదహరిస్తూ విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు.

## బెంగాల్ ఎన్నికల వేళ ఐ-ప్యాక్ వెనక్కి?

### క్లారిటీ ఇచ్చిన తృణమూల్ కాంగ్రెస్



2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ఐ-ప్యాక్ తన కార్యకలాపాలను 20 రోజుల పాటు నిలిపి చేసిందంటూ సోషల్ మీడియా, కొన్ని మీడియాలో వార్తలు వస్తున్నాయి. కాగా ఈ వార్తలపై తృణమూల్ కాంగ్రెస్ స్పందిస్తూ.. అటువంటి వార్తలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేసింది. ఐ-పాక్ కార్యకలాపాలను నిలిపేసిందనే సమాచారం 'అవాస్తవం' అని కొట్టిపారేస్తూ పార్టీ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. క్షేత్రస్థాయిలో గందరగోళం సృష్టించేందుకే విపక్షాలు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడింది.

## మహిళలకు మోడీ బంపర్ ఆఫర్

### ప్రతి మహిళకు ఏటా రూ.36 వేలు!


2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** పశ్చిమ బెంగాల్‌లోని బిష్ణుపూర్‌లో జరిగిన 'విజయ సంకల్ప సభ'లో ప్రధాని నరేంద్ర మోదీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కేంద్ర పథకాలను అడ్డుకుంటున్న టీఎంసీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ప్రధాని వివరించారు.

మాతృశక్తి భరోసా కార్డు: రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఈ కార్డు ద్వారా ఏటా రూ.36,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## రేవంత్ సీఎం కావడానికి

## అవే కారణం

### బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు


2 లో

# ఏడాది తర్వాత బహిరంగ సభకు కేసీఆర్

## టార్గెట్ రేవంత్ రెడ్డి? మోడీ?

- జగిత్యాల సభపై రాష్ట్ర రాజకీయాల దృష్టి
- ఒకే రోజు అధికార-ప్రతిపక్ష పర్యటనలు
- రేవంత్ రెడ్డి మేడిగడ్డ టూర్ హాట్ టాపిక్
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మళ్లీ రాజకీయ దుమారం
- బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం
- కాంగ్రెస్-బీఆర్ఎస్ మాటల యుద్ధం మొదలవుతుందా?
- మేడిగడ్డ వైఫల్యాలపై ప్రభుత్వ ఫోకస్
- తెలంగాణ రాజకీయాల్లో మైండ్ గేమ్ స్టార్ట్

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పొలిటికల్ హీట్ పెరిగింది. ఒకే రోజు అధికార, ప్రతిపక్ష నేతల పర్యటనలు ఆసక్తిగా మారాయి. నేడు జగిత్యాలలో బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కాబోతుండగా అదే రోజు సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుండటం సంచలనం రేపుతోంది. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఒకే రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటనలు ఉండటంతో రాష్ట్రంలో మరోసారి మైండ్ గేమ్ మొదలైందా అనే చర్చ తెరపైకి వస్తోంది.

ఏడాది తర్వాత పబ్లిక్ లోకి:

కాంగ్రెస్ మాజీ నేత జీవన్ రెడ్డి కారెక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తోంది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ పబ్లిక్ లోకి రావడం లేదు. దాదాపు ఏడాది తర్వాత ఆయన బహిరంగ సభకు రాబోతున్నారు.




మిగతాది 2 లో..

## రాష్ట్రంలో ట్వీట్ల రాజకీయం

### విజయమ్మకు లోకేష్ విషెస్.. పవన్‌కు జగన్ పరామర్శ


2 లో

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే విమర్శలు, ప్రతివిమర్శలకు భిన్నంగా ఆదివారం ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపట్ల ఒకరు ప్రదర్శించిన మర్యాదపూర్వక ట్వీట్లు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి.

## దక్షిణాదికి అన్యాయం జరగనివ్వం

### స్పష్టత ఇచ్చిన ప్రధాని మోడీ


2 లో

# కాంగ్రెస్ నిరక్షరాస్యుల పార్టీ..

## మరోసారి తేజస్వి సూర్య వివాదస్పద వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలపై రేగుతున్న దుమారంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మరోసారి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే తన మాటలను వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నేను లోక్‌సభలో ఏం మాట్లాడానో మరోసారి కాంగ్రెస్ నేతలు శ్రద్ధగా వినాలి. నా మాటల్లోని అసలు అర్థాన్ని తెలుసుకోకుండా రాద్ధాంతం చేయడం సరికాదు. నేను మాట్లాడినవి చాలా సింపుల్ మాటలు. వీలైతే వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని "నిరక్షరాస్యుల పార్టీ" గా అభివర్ణిస్తూ తేజస్వి సూర్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు ఉద్దేశపూర్వకంగా, లేదా అజ్ఞానంతోనే ఈ నిరసనలు చేస్తున్నారు. నా మాటలను తప్పుగా అర్థం చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు అని తేజస్వి సూర్య కీలక వ్యాఖ్యలు చేశారు.

కాగా, ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై తేజస్వి సూర్య చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఆయన వ్యాఖ్యలను తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం కలిగించేవిగా అభివర్ణిస్తూ క్షమాపణలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని తెలుపుతూ, కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు.

# బెంగాల్ ఎన్నికల వేళ ఐ-ప్యాక్ వెనక్కి?

## క్లారిటీ ఇచ్చిన తృణమూల్ కాంగ్రెస్

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ఐ-ప్యాక్ తన కార్యకలాపాలను 20 రోజుల పాటు నిలిపి చేసిందంటూ సోషల్ మీడియా, కొన్ని మీడియాలో వార్తలు వస్తున్నాయి. కాగా ఈ వార్తలపై తృణమూల్ కాంగ్రెస్ స్పందిస్తూ.. అటువంటి వార్తలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేసింది. ఐ-పాక్ కార్యకలాపాలను నిలిపేసిందనే సమాచారం 'అవాస్తవం' అని కొట్టిపారేస్తూ పార్టీ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. క్షేత్రస్థాయిలో గందరగోళం సృష్టించేందుకే విపక్షాలు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడింది.

ఐ-ప్యాక్ పశ్చిమ బెంగాల్ బృందం ఇప్పటికీ టీఎంసీ తో కలిసి పూర్తిస్థాయిలో పనిచేస్తోందని, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని పార్టీ తెలిపింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్న రెండు దశల పోలింగ్‌పై బెంగాల్ ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, మే 4న వచ్చే ఫలితాలు విపక్షాల కుట్రలకు తగిన సమాధానం చెబుతాయని టీఎంసీ పేర్కొంది. ఐ-ప్యాక్ డైరెక్టర్ వినేష్ చందేల్ను మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఇటీవల అరెస్టు చేసిన నేపథ్యంలో, ఆ సంస్థ తన కార్యకలాపాలను నిలిపివేసి ఉండవచ్చని ఊహాగానాలు మొదలయ్యాయి.

అయితే, ఈ అరెస్టును 'రాజకీయ కక్షసాధింపుగా అభివర్ణించిన టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి తప్పుడు కథనాలను సృష్టిస్తున్నారని, బెంగాల్ ప్రజలు ఇటువంటి బెదిరింపులకు, తప్పుడు సమాచారానికి లోనుకారని టీఎంసీ తన ప్రకటనలో ధీమా వ్యక్తం చేసింది.

# రాష్ట్రంలో ట్వీట్ల రాజకీయం

## విజయమ్మకు లోకేష్ విషెస్.. పవన్‌కు జగన్ పరామర్శ



**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే విమర్శలు, ప్రతివిమర్శలకు భిన్నంగా ఆదివారం ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపట్ల ఒకరు ప్రదర్శించిన మర్యాదపూర్వక ట్వీట్లు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి.

విజయమ్మకు లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "వైఎస్ విజయమ్మ గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఆమె నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంతో జీవించాలని కోరుకుంటున్నాను," అని లోకేష్ ట్వీట్ చేశారు. ప్రత్యర్థి పార్టీ నేత కుటుంబానికి ఆయన ఈ విధంగా శుభాకాంక్షలు తెలపడం అందరినీ ఆకర్షించింది.

పవన్ త్వరగా కోలుకోవాలన్న జగన్

మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ గత శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం ఆయనకు వైద్యులు ఓ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ.. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "పవన్ కల్యాణ్ సర్జరీ తర్వాత త్వరగా, పూర్తిస్థాయిలో కోలుకోవాలని కోరుకుంటున్నాను. గెట్ వెల్ సూన్," అని జగన్ ట్వీట్ చేశారు.

రాజకీయంగా నిత్యం మాటల యుద్ధం చేసుకునే ఈ నాయకులు, వ్యక్తిగత, ఆరోగ్య విషయాల్లో ఒకరినొకరు పలకరించుకోవడం ఏపీ రాజకీయాల్లో చర్చకు దారితీసింది. లోకేష్, జగన్ ఇద్దరూ ఒకే రోజు ఇలాంటి ట్వీట్లు చేయడంతో నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# దక్షిణాదికి అన్యాయం జరగనివ్వం

## స్పష్టత ఇచ్చిన ప్రధాని మోడీ



**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో, విపక్షాలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలులో ఈ సవరణ ఒక కీలక ముందడుగు అని, దీనిని అడ్డుకోవడం అంటే దేశంలోని 'నారీ శక్తి' పురోగతిని ఆపడమేనని ఆయన విమర్శించారు. అధికారం కోసం విపక్షాలు చేస్తున్న ఇటువంటి రాజకీయాలు దేశ భవిష్యత్తుకు తీరని నష్టం కలిగిస్తాయని పీఎం హెచ్చరించారు.

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రధాని మోడీ తాజా సందేశంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకుండా చూసేందుకే తమ ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించిందని వివరించారు. ఈ బిల్లు ద్వారా సీట్ల సంఖ్యను పెంచి, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు న్యాయం చేయాలని భావించినట్లు పేర్కొన్నారు. విపక్షాలు అడ్డంకులు సృష్టించినప్పటికీ, ప్రతి ప్రాంతానికి మరియు ప్రతి వర్గానికి న్యాయం జరిగే వరకు తమ ప్రభుత్వం విశ్రమించదని ప్రధాని మోడీ తన వీడియోలో దృఢంగా ప్రకటించారు.

# ఏడాది తర్వాత బహిరంగ సభకు కేసీఆర్..టార్గెట్ రేవంత్ రెడ్డి? మోడీ?




**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పొలిటికల్ హీట్ పెరిగింది. ఒకే రోజు అధికార, ప్రతిపక్ష నేతల పర్యటనలు ఆసక్తిగా మారాయి. నేడు జగిత్యాలలో బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కాబోతుండగా అదే రోజు సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుండటం సంచలనం రేపుతోంది. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఒకే రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటనలు ఉండటంతో రాష్ట్రంలో మరోసారి మైండ్ గేమ్ మొదలైందా అనే చర్చ తెరపైకి వస్తోంది.

ఏడాది తర్వాత పబ్లిక్ లోకి:

కాంగ్రెస్ మాజీ నేత జీవన్ రెడ్డి కారెక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తోంది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ పబ్లిక్ లోకి రావడం లేదు. దాదాపు ఏడాది తర్వాత ఆయన బహిరంగ సభకు రాబోతున్నారు. గతేడాది ఏప్రిల్ 27న వరంగల్?లో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి హాజరైన కేసీఆర్ ఆ తర్వాత పబ్లిక్ మీటింగ్?లకు ఎక్కడా హాజరు కాలేదు. అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలు మినహా మిగతా అన్ని వ్యవహారాలు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచే కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాది తర్వాత రేపు జగిత్యాల సభకు కేసీఆర్ వస్తుండటం స్టేట్ పాలిటిక్స్ లో ఆసక్తిగా మారింది.

రేవంత్ రెడ్డి? మోడీ?:


సుదీర్ఘ విరామం తర్వాత పబ్లిక్ మీటింగ్?కు హాజరు కాబోతున్న కేసీఆర్.. ఈ సభ ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయబోతున్నారు. అయితే ఇన్నాళ్లు పార్టీపై అధికార పక్షం తీవ్ర స్థాయిలో దాడి చేసినా మౌనంగా ఉన్న కేసీఆర్ జగిత్యాల సభ ద్వారా తన ప్రత్యర్థులకు ఎలాంటి కౌంటర్ ఇవ్వబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది. అసలు రేపటి సభలో ఆయన టార్గెట్ చేయబోయేది సీఎం రేవంత్ రెడ్డినా? లేక ప్రధాని మోడీనా అనేది సస్పెన్స్ గా మారింది. ఇవేవి కాకుండా తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిణామాల దృష్ట్యా చంద్రబాబుపై విమర్శలు ఎక్కుపెడతారా అనేది వేచి చూడాలి.

కేసీఆర్ వైఫల్యాలే టార్గెట్గా రేవంత్ రెడ్డి స్కెచ్:

ఇక కేసీఆర్ సభ రోజే సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. మేడిగడ్డ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చూపించడంతో పాటు అక్కడికక్కడే బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు కౌంటర్ ఇవ్వాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా తెలుస్తోంది. ఇటీవలే కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం మేడిగడ్డను పరిశీలించబోతున్నారు. కాళేశ్వరం విషయంలో ఈసారి సీఎం డోస్ ఎలా ఉండబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

# మావిగన్‌తో ముప్పే..అప్పులతో అమరావతి వద్దు

## : విజయసాయి రెడ్డి సంచలనం



**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని నిర్మాణం పేరుతో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తప్పుబట్టారు. కేవలం అప్పులపై ఆధారపడి లక్షల కోట్ల రూపాయల అంచనాలతో రాజధానిని నిర్మించాలనుకోవడం ఆర్థిక ఆత్మహత్యే అవుతుందని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ తరహాలో దశలవారీ అభివృద్ధి అవసరం

దేశ రాజధాని ఢిల్లీ నిర్మాణ శైలిని ఉదహరిస్తూ విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. ఢిల్లీ నగరం ఏనాడూ ఒకేసారి అప్పులతో నిర్మితం కాలేదని, దశాబ్దాల కాలంలో అవసరాలకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌కు కూడా అటువంటి ఆర్థిక క్రమశిక్షణ కలిగిన రాజధాని నమూనా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. భారీ అంచనాలతో కాకుండా, ఏకీకృత పద్ధతిలో అభివృద్ధి చేయాలని సూచించారు.

మావిగన్ ప్రతిపాదనపై విమర్శల జల్లు

ప్రభుత్వం ప్రతిపాదించిన మావిగన్ కాన్సెప్ట్‌పై విజయసాయి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ప్రతిపాదన వల్ల పరిపాలన వికేంద్రీకరణ కాకుండా, విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిరోజూ కొత్త ప్రయోగాలు చేయడం వల్ల పెట్టుబడిదారుల్లో అనిశ్చితి నెలకొంటుందని, ఫలితంగా ఏపీకి వచ్చే పెట్టుబడులు వెనక్కి తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజధాని అనేది పరిపాలనకు నాడీకేంద్రంలా ఉండాలి తప్ప, గందరగోళానికి వేదిక కాకూడదని హితవు పలికారు.

రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

రాజధాని ప్రాంత రైతుల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. "లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆకాశహర్మ్యాలు నిర్మించడం కంటే, ఆర్థిక స్థిరత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఉపయోగపడేలా రాజధానిని నిర్మించడం ముఖ్యం. అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని నెట్టే రాజధాని నమూనా సరైంది కాదు," అని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

# మహిళలకు మోడీ బంపర్ ఆఫర్..

## ప్రతి మహిళకు ఏటా రూ.36 వేలు! బెంగాల్ వేదికగా ప్రధాని హామీ



**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** పశ్చిమ బెంగాల్‌లోని బిష్ణుపూర్‌లో జరిగిన 'విజయ సంకల్ప సభ'లో ప్రధాని నరేంద్ర మోడీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కేంద్ర పథకాలను అడ్డుకుంటున్న టీఎంసీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ప్రధాని వివరించారు

మాతృశక్తి భరోసా కార్డు: రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఈ కార్డు ద్వారా ఏటా రూ.36,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

గర్భిణీలకు సాయం: గర్భిణీ స్త్రీలకు రూ. 21,000 ప్రత్యక్ష నగదు బదిలీతో పాటు, బిడ్డ పుట్టినప్పుడు అదనంగా రూ.5,000 సాయం అందుతుందని పేర్కొన్నారు.

విద్య, భవిష్యత్తు: ఆడపిల్లల చదువు, భవిష్యత్తు కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేస్తామని వాగ్దానం చేశారు.

ఆరోగ్యం, గృహవసతి: ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, పక్కా ఇళ్ల నిర్మాణానికి రూ.1.5 లక్షల సాయం అందిస్తామన్నారు.

టీఎంసీపై విరుచుకుపడిన ప్రధాని..

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును టీఎంసీ వ్యతిరేకించడాన్ని మోడీ తప్పుబట్టారు. "బెంగాల్ సోదరీమణుల కలలను టీఎంసీ నీరుగార్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యం ఆ పార్టీకి ఇష్టం లేదు" అని మండిపడ్డారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పట్ల టీఎంసీ నేతల అనుచిత వైఖరిని ప్రస్తావిస్తూ, గిరిజన మహిళల పట్ల ఆ పార్టీకి ఉన్న చిన్నచూపును ఎండగట్టారు. టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, దీనిని తాము సహించబోమని స్పష్టం చేశారు. పేదలకు అందాల్సిన ఉచిత రేషన్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ధ్వజమెత్తారు.

బెంగాల్‌లో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, బీజేపీ అధికారంలోకి వస్తే శాంతిభద్రతలను కఠినంగా అమలు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుకుంటున్న 'స్పీడ్ బ్రేకర్' ప్రభుత్వాన్ని సాగనంపాలని ఆయన ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల్లో బెంగాల్‌లో మార్పు తథ్యమని, మహిళల శక్తితోనే అభివృద్ధి చెందిన భారతదేశం, అభివృద్ధి చెందిన బెంగాల్ నిర్మాణం సాధ్యమవుతుందని మోడీ అన్నారు.

# 'ప్రాజెక్ట్ పునర్విక'.. మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన



**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** అరుదైన జన్యుపరమైన వ్యాధులతో బాధపడే చిన్నారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా 'ప్రాజెక్ట్ పునర్విక' అనే బృహత్తర కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధితో పోరాడుతున్న కర్నూలుకు చెందిన 11 నెలల చిన్నారి పునర్వికకు, ఇటీవల దాతల సాయంతో రూ. 16 కోట్ల ఖరీదైన 'జోల్ జెన్ స్మా' ఇంజెక్షన్ అందించిన ఆదుకున్న విషయం తెలిసిందే. ఆ పాపకు చికిత్స అందిస్తున్న సమయంలో అక్కడే ఉన్న మంత్రి లోకేశ్.. తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. పునర్విక అదృష్టవంతురాలని, మరి ఇలాంటి వ్యాధులతో నిశ్శబ్దంగా పోరాడుతున్న వేలాది మంది ఇతర చిన్నారుల పరిస్థితి ఏమిటన్న ఆలోచనలో నుంచే ఈ 'ప్రాజెక్ట్ పునర్విక' పుట్టుకొచ్చినట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు.

ప్రాజెక్ట్ పునర్విక ప్రధాన ఉద్దేశాలు ఇవే..

అరుదైన వ్యాధుల చికిత్సకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో కలిసి మరింత మెరుగైన విధానాల (పాలసీల) రూపకల్పన కోసం కృషి చేయడం. ఈ అరుదైన ఔషధాల ధరలు తగ్గించడానికి, అవి రోగులకు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చేలా చేయడానికి గ్లోబల్ ఫార్మా సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం. డాక్టర్ రమేష్ కోనకి వంటి వైద్య నిపుణులు, భారతీయ ఫార్మా కంపెనీల సహకారంతో దేశీయంగానే మందుల తయారీకి మార్గాలు అన్వేషించడం. ఈ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ఒంటరిగా పోరాడుతున్న బాధితుల కుటుంబాలకు భరోసానిచ్చేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఆర్థిక స్తోమత లేదన్న ఏకైక కారణంతో ఏ చిన్నారి భవిష్యత్తూ ఆగిపోకూడదన్నదే తన లక్ష్యమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక పాలసీ కాదని, వేలాది మంది చిన్నారులకు పునర్జన్మ ప్రసాదించే ఒక బాధ్యత అని ఆయన ప్రకటించారు.

# రేవంత్ సీఎం కావడానికి అవే కారణం

## బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదులపై ముఖ్యమంత్రి అయ్యారని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ విమర్శించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తానని రేవంత్ రెడ్డి మాట తప్పారు. నెలలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. తులం బంగారం, స్కూటీల పేరుతో ఆశలు రేపి మహిళలను నిలువునా ముంచారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ఇప్పుడు చేస్తున్న పాలనకు అసలు పొంతన లేదు. మహిళా బిల్లును అడ్డుకోవాలని చూస్తూ రేవంత్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటరీ నియోజకవర్గాల విభజనపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని బండి సంజయ్ ఆరోపించారు.

కేసీఆర్ తరహాలోనే రేవంత్ పాలన..

బీఆర్ఎస్ హయాంలో జరిగిన మోసాలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ పునరావృతమవుతున్నాయని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ ఏ విధంగా అయితే అబద్ధాలు, మోసాలతో తెలంగాణను పాలించారో, రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడుస్తున్నారు. పేరు మారింది కానీ, ప్రజలను వంచించే తీరు మాత్రం మారలేదు. అబద్ధాలతో ఎంతో కాలం నెట్టుకు రాలేరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు మాని, మహిళలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# పటాసుల ఫ్యాక్టరీలో పేలుడు..

## 17 మంది దుర్మరణం




**న్యూస్ డెస్క్, 19 ఏప్రిల్ (ఇది కద నిజం):** తమిళనాడు లో ఘోరం జరిగింది. పటాసుల ఫ్యాక్టరీలో భారీ పేలుడు చోటుచేసుకుంది. విరుద్‌నగర్ జిల్లా లోని ఓ బాణసంచా పరిశ్రమలో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 17 మంది మృతిచెందారు. పలువురికి గాయాలయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఘటనాస్థలంలో ఇంకా భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక బృందాలు.. మంటలను అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నాయి. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని మంత్రులను ఆదేశించారు.

# బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి

### ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

### తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు

ఎమ్మెల్యే




ఇది కద నిజం ,హైదరాబాద్ : ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్ కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు.

ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు.

బాపూరావు తెలంగాణ జాగృతి నుంచే బీఆర్ఎస్ లో చేరి రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందన్నారు. సిరిసిల్ల జిల్లా నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు ఈరోజు జాగృతిలో చేరారని అన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కవిత ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రెండుసార్లు అయ్యానని తెలిపారు. పార్టీలోకి మధ్యలో వచ్చిన వాళ్లు మంత్రులు అయ్యారని, తనకు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ లో చేరినా తనకు తగిన ప్రాధాన్యత దక్కలేదన్నారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత ఇచ్చోడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన అనుచరులు, కార్యకర్తలను పార్టీలో చేర్పిస్తానని అన్నారు.

**జనగణనలో ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి**

జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కానిస్ట్యూషనల్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 3 లక్షల మంది ఆదివాసీలను అడవి నుంచి దూరం చేస్తున్నారని, తిరిగి వారికి అడవిలో అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో మతం కేటగిరిలో ఆదివాసీ అనే కాలమ్ పెట్టలేదని, తో ఆదివాసీలు తామ మతాన్ని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇది దేశ మూలవాసులైన ఆదివాసీల సంస్కృతిని అవమానించడమేనని మండిపడ్డారు. ఆదివాసీలు తమ మతం చెప్పుకునేలా జనగణనలో ప్రత్యేక కాలమ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల భాష "కోయతూర్" ను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలోని 12 కోట్ల మంది ఆదివాసీలు నిజమైన భారత దేశ సంస్కృతికి ప్రతినిధులని వారి గౌరవాన్ని కాపాడేలా తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ ఉంటుందని ప్రకటించారు. సమావేశంలో ఆదివాసీ జేఏసీ ముఖ్య నాయకులు పాదూరి శ్రీనివాస్, పాయం సత్యనారాయణ, మాడవి నర్సింగరావు, వట్టం నారాయణ దొర, రమణాల లక్ష్మయ్య, వజ్జ నర్సింహరావు, కబ్బాక శ్రావణ్ కుమార్, కుర్సంగ వేణు, వరియ శ్రీనివాస్, షడమాకి సంజీవ్, ఆత్రం పైకాజీ, పోదెం భార్గవ, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ఆదివాసీ జాగృతి అధ్యక్షుడు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: పామేన భీమ్ భరత్

ఇది కద నిజం, నవాబుపేట్: నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో లబ్ధిదారుడు పోతురాజు రాధాకృష్ణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్ మరియు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కొనియాడారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ, పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, నవాబ్ పేట సర్పంచ్ నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్, చించల్ పేట్ సర్పంచ్ అనంత రాములు తదితరులు పాల్గొన్నారు. ఇంకా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి, బందయ్య గౌడ్, దయాకర్ రెడ్డి, శేఖర్, తిప్పు సుల్తాన్, సంగమేశ్, ప్రసాద్, మన్నెయ్యతో పాటు వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు మల్లేష్, రాజు, మహేందర్ రెడ్డి, రాజు రాములు, త్యాగ రాజు, సందీప్, పర్మయ్య, జంగయ్య, శ్యాంకిషోర్, విష్ణు వర్ధన్, రాహుల్, ప్రభాకర్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, వెంకయ్య, మీరజ్, అమీర్, బబ్లూ, భుజంగం, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.






# భవన నిర్మాణ కార్మికులందరూ లేబర్ కార్డులు పొందాలి

## రాజేంద్రనగర్‌లో ఘనంగా లేబర్ కార్డుల పంపిణీ మరియు దరఖాస్తు కార్యక్రమం

ఇది కద నిజం,రాజేంద్రనగర్, ఏప్రిల్ 19:భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందుకోవాలంటే తప్పనిసరిగా లేబర్ కార్డు మరియు ఈ-శ్రమ కార్డులను కలిగి ఉండాలని సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రాజేంద్రనగర్ మండలంలోని సీపీఐ కార్యాలయం ఏ.ఆర్. దేవరాజ్ భవన్‌లో ఏఐటియుసి మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్మికులకు లేబర్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిర్వహించారు.

ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని చింతల్‌మెట్, శివరాంపల్లి, రాజేంద్రనగర్, హైదర్‌గూడ, బుద్వేల్ వంటి ప్రధాన లేబర్ అడ్డాల్లో వేలాది మంది కార్మికులు పనులు చేసుకుంటున్నారని, అయితే వారిలో చాలా మందికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల ప్రమాద బీమా, ఇతర సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా తమ యూనియన్ పనిచేస్తోందని, అందులో భాగంగానే ఈరోజు సుమారు 60 మంది కార్మికులకు కొత్తగా లేబర్ కార్డుల కోసం దరఖాస్తు చేయించామని తెలిపారు. అలాగే గతంలో దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న వారికి కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు. మహిళా కార్మికుల తరఫున ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ మండల ఉపాధ్యక్షురాలు కుక్కునూరు వాణి, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఎండి సలీం మరియు పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్మికుల హక్కుల కోసం, వారి భద్రత కోసం నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు.

# జొన్నాడ గోదావరిలో "భోగి" సినిమా సందడి



రావులపాలెం (ఇది కద నిజం) ఏప్రిల్ :19యాక్షన్ థ్రిల్లర్ సినిమా డైరెక్టర్ గా ప్రసిద్ధికెక్కిన సంపత్ నంది దర్శకత్వంలో రూపొందిస్తున్న "భోగి" సినిమా షూటింగ్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ-రావులపాలెం గోదావరి మధ్యలో చిత్రీకరిస్తున్నారు. కేవలం రాత్రి సమయంలోనే భారీ విద్యుత్తు వెలుగుల మధ్య ఈ షూటింగ్ జరుపుతున్నారు.ఇసుకు తిన్నెలపై హీరో శర్వానంద్ తో ఓ భయానక ఫైటింగ్ దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు. అందుకు సంబంధించి అక్కడ భారీ సెట్టింగ్ లను ఏర్పాటు చేశారు. రంపచోడవరం అటవీ ప్రాంతంలో ఈ నెల 25 వరకు ఈ సినిమా షూటింగ్ నిర్వహిస్తామన్నారు.రామచరణ్ తో రచ్చ,గోపీచంద్ తో సిటీ మార్,రవితేజ తో బెంగాల్ టైగర్ వంటి హిట్ సినిమా దర్శకుడు సంపత్ నంది ఈ సినిమా చిత్రీకరిస్తున్నందున భారీ అంచనాలు ఉన్నాయి.1960 లో నార్త్ తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులలో జరిగిన సంఘటనలు ఆధారంగా ఈ సినిమా రూపొందిస్తున్నారు.

యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా పలు భాషల్లో ఈ సినిమా విడుదల చేస్తామని చిత్ర యూనిట్ తెలిపింది. ఇప్పటికే సుమారు 60 శాతం వరకు షూటింగ్ జరిగినట్లు వివరించారు. హీరో శర్వానంద్ సరసన ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్,డింపుల్ హయాతి లు నటిస్తున్నారని వివరించారు.జొన్నాడ ఏటుగట్టు నుంచి సుమారు మూడు కిలోమీటర్లు వాహనాలు అంతగా వెళ్లని ప్రాంతంలో ఈ షూటింగ్ జరుగుతుంది.పదుల సంఖ్యలో చిత్ర బృందం ఇక్కడ పనిచేస్తున్నారు.అయితే ఈ షూటింగ్ తిలకించడానికి అంతగా ఎవరూ రావడం లేదు. ఎందుకంటే రాత్రి ఎనిమిది గంటల సమయం లో ప్రారంభించి తెల్లవారుజాము వరకూ షూటింగ్ నిర్వహిస్తున్నారు. అంత మారుమూల ప్రాంతానికి వెళ్లడానికి స్థానికులు వెనకాడుతున్నారు.అయితే రావులపాలెం బ్రిడ్జి నుంచి గోదావరి మధ్య విద్యుత్ కాంతులతో జరిగే షూటింగ్ సందడి చేస్తుంది.

# బీఆర్ఎస్ మీద ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



## హాట్ కామెంట్స్

జగిత్యాల: టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మీద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విరుచుకు పడ్డారు. కేసీఆర్ ని ఎక్కువ విమర్శించింది జీవన్ రెడ్డి అని అన్నారు. ఎల్ రమణ, జీవన్ రెడ్డి విమర్శించుకున్నారు. ఇప్పుడు ఒకటయ్యారు అని అన్నారు. బారాస లో నేను టిక్కెట్ కోసం మీ వద్దకు రాలేదు..బతిమాలి టిక్కెట్ ఇచ్చారు. మీ వద్ద ఉన్నది అక్రమ సంపాదన, అహంకారం. నా వద్ద ఉన్నది మంచితనం ..క్రాస్ బీడ్ అన్నావ్... మీది ఏ క్రాస్ బ్రీడ్...మీరు ఎంత మందిని చేర్చుకున్నారు. మీరు క్రాస్ బ్రీడ్..పనులు చేసినాము, మీరు నిధులు ఇవ్వలేదు... సీఎం రేవంత్ రెడ్డి నిధులు లు ఇచ్చారు. అన్ని పార్టీలతో సంసారం చేశారు.మీది అక్రమ సంపాదన.మాది ఎప్పటినుంచో రాజకీయ కుటుంబం అని సంజయ్ కుమార్ విమర్శలు కురిపించారు.

# జలధార-జలహారతి పై టెలి కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి ,ఇది కద నిజం,ఏప్రియల్ 19 : జలదార కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడంలో నోడల్ ఆఫీసర్లే కీలకంగా వ్యవహరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భూగర్భ జలాలను పెంచే విధంగాను వర్షాకాలంలో పడుతున్న నీటిని సక్రమంగా వినియోగించడంలోనూ విధానాలను అవలంబించాలని అధికారులకు సూచన చేశారు.అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులు పటిష్టంగా పర్యవేక్షించాలి.నీటి సంరక్షణ-నీటి భద్రత విషయంలో అన్నమయ్య జిల్లా మోడల్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు కావాలి.జలధార కార్యక్రమాన్ని సవాల్ గా తీసుకుని పని చేయాలి. భారీ వర్షాలు పడినా నీటి ముంపు లేకుండా ఉండేలా కాల్వలను, చెరువుల మరమ్మతులు.వర్షాకాలంలో చెరువులన్నీ నింపేలా చర్యలు తీసుకోవాలి అని చంద్రబాబు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో డ్రైన్లను బాగు చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుంది. విద్యుత్ భారం తగ్గితే... వేరే కార్యక్రమాలకు ఆ నిధులను వినియోగించుకోవచ్చు అని ఏపీ సీఎం తెలిపారు.రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఉన్న పుష్కరిణులకు నీటి లభ్యత కల్పించేలా జలధార కార్యక్రమం చేపట్టాలి ,దేవాలయాల పుష్కరిణుల్లో నీటిని నింపేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి,జలధార పనుల ప్రభావం ఏ మేరకు ఉంటుందో విశ్లేషించాలి. జలధార కార్యక్రమం పై అధికారులు అందరూ బాధ్యతగా ఉండాలని ఏపీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# కేసీఆర్ సభ మీద సమీక్ష



కరీంనగర్ (ఇది కద నిజం): జిల్లా కేంద్రంలోని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల క్యాంపు కార్యాలయం లో నేడు మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కేసీఆర్ అని వారి చరిత్రను ఎవరు చెరుపలేరు అన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా.. ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టే విధానం తప్ప.. ఇప్పటికీ .. తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. కెసిఆర్ బయటకు రాడు అని విమర్శలు చేసే కాంగ్రెస్ నాయకులకు... కెసిఆర్ జగిత్యాల సభతో బయటికి వస్తున్న అనగానే భయం పుట్టి... రేపు ఎల్లుండో రైతుబంధు వేస్తానని ప్రకటించడం హాస్యస్పదమన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు. కెసిఆర్ కిట్టు , దళిత బంధు , వృద్ధులకు పెన్షన్, రైతు బీమా, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను.. అమలు చేశారని.. ఈ పథకాల పైన .. ఇంతకు రెట్టింపు ఇస్తానని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి.. కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలన్నిటిని బందు చేసిందని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రజలకు పనికివచ్చే ఏ ఒక్క ప్రాజెక్టు కట్టకుండానే.. ఈ రెండున్నర ఏళ్ల కాలంలో.. మూడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు.రేపు జగిత్యాల లో జరిగే సమావేశానికి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బారాసా లో కెసిఆర్ సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో... తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్ , గందె మహేశ్ మైనార్టీ నాయకులు మీర్ సౌఖత్ ఆలీ , నారదాసు వసంతరావు, గూడెల్లి రాజ్ కుమార్, పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సినిమా న్యూస్



## మెగాస్టార్ మూవీలో బాలీవుడ్ నటుడు

టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవి తాజాగా 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో భారీ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇక మరికొన్ని రోజుల్లోనే చిరంజీవి, దర్శకుడు బాబి కాంబినేషన్‌లో ఓ కొత్త సినిమా ప్రారంభం కానుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఈ చిత్రంలో ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తమన్ సంగీతం అందించనున్న ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సినీ వర్గాల్లో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో అత్యంత కీలకమైన పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ నటుడు అనిల్ కపూర్‌ను తీసుకోవాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు, అందులో భాగంగా ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అన్ని అనుకూలంగా జరిగితే ఈ చిత్రంలో అనిల్ కపూర్ నటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. చిరంజీవి, అనిల్ కపూర్ మధ్య మంచి స్నేహబంధం ఉన్న నేపథ్యంలో, ఈ సినిమాలో నటించేందుకు అనిల్ కపూర్ ఒప్పుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.





## పెద్ది వరల్డ్‌లోకి సంయుక్త మీనన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వి కపూర్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే కొన్ని రోజుల క్రితం ఈ సినిమాను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కొత్త విడుదల తేదీని మాత్రం ఇప్పటివరకు వెల్లడించలేదు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ఐటమ్ సాంగ్‌ను మినహాయిస్తే, మొత్తం షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. ఈ స్పెషల్ సాంగ్‌లో ఏ హీరోయిన్ నటించబోతుందనే విషయంపై ఇప్పటికే అనేకమంది హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి.

తాజాగా ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్‌ను తీసుకోవాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఆమెతో సంప్రదింపులు కూడా జరుపుతున్నట్లు సమాచారం. అన్ని అనుకూలంగా జరిగితే ఈ సినిమాలో సంయుక్త మీనన్ ఐటమ్ సాంగ్ చేసే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, శివరాజ్ కుమార్, దివ్యేంధు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

## 'లెనిన్'లో నాగార్జున మార్పులు?




అఖిల్ అక్కినేని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అక్కినేని నాగార్జున వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అఖిల్, పెద్ద హిట్ అందుకున్న దాఖలాలు లేవు. మంచి హిట్టు కోసం చాలా కష్టపడుతున్నాడు అఖిల్. ఈ నేపథ్యంలోనే లెనిన్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. అఖిల్ అక్కినేని హీరోగా చేస్తున్న ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా మెరువనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

లెనిన్ సినిమాలో వేలు పెడుతోన్న నాగ్?

అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ లెనిన్, షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ తరుణంలో ఈ సినిమా ఫైనల్ కట్ చూశాడట అక్కినేని నాగార్జున. అయితే ఈ ఫైనల్ కట్ చూసిన నాగార్జున, కొన్ని మార్పులను సూచించినట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. దీంతో సినిమాను ట్రిమ్ చేసే పనిలో ఎడిటర్ ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన యెట్టా యెట్టా సాంగ్ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉండగా లెనిన్ సినిమా జూన్ 26వ తేదీన రిలీజ్ కానుంది.

## హారర్ అంటే నవ్వులాట కాదు

మాస్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసే దర్శకుడు ప్రశాంత్ నీల్, ఇప్పుడు రూట్ మార్చి హారర్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా పేరు '418'. హారర్-కామెడీ చిత్రాల హవా నడుస్తున్న ఈ రోజుల్లో, వాటన్నింటికీ భిన్నంగా ప్రేక్షకులను వణికించే ప్యూర్ హారర్ మూవీగా ఇది రూపొందుతోంది. దర్శకుడు కీర్తన్ నాదగౌడ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. "హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా పోస్టర్ బయటకు వచ్చింది. అంటే, ఈ సినిమాలో కామెడీకి అస్సలు చోటు ఉండదని, కేవలం భయం, మిస్టరీ మాత్రమే ప్రధానాంశంగా ఉంటాయని చిత్రబృందం స్పష్టం చేస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్ చూస్తేనే ప్రేక్షకులకు గూస్‌బంప్స్ రావడం ఖాయం. రక్తం మరకలతో ఉన్న ఒక తలుపు, దానిపై '418' అనే నంబర్ ఉంచడం చూస్తుంటే, ఇందులో ఏదో పెద్ద మిస్టరీ ఉందని అర్థమవుతోంది. ఇది కేవలం దెయ్యాల కథా లేక సైకలాజికల్ థ్రిల్లరా అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే.

ఈ సినిమాకు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్ ప్రశాంత్ నీల్. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ యాక్షన్, ఈ హారర్ మూవీకి కూడా తోడైతే బ్లాక్ బస్టర్ హిట్ అవడం ఖాయం. మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద నిర్మాణ సంస్థ, ప్రశాంత్ నీల్ లాంటి విజనరీ దర్శకుడు కలిసి ఈ సినిమాను సమర్పిస్తుండటంతో, ఇది పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. మాస్ డైరెక్టర్ హారర్ ప్రపంచంలోకి అడుగుపెడుతుండటంతో ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అయ్యింది. ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నటుల ఎంపికలో కూడా కొత్తదనం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. హారర్ సినిమాలను ఇష్టపడే వారికి '418' ఒక సరికొత్త అనుభవాన్ని ఇస్తుందని చిత్రయూనిట్ నమ్మకంగా ఉంది. ప్రశాంత్ నీల్ సపోర్ట్ ఉంది కాబట్టి, మేకింగ్ పరంగా కూడా సినిమా హాలీవుడ్ స్థాయి క్వాలిటీతో ఉండే అవకాశం ఉంది.

